# ఎంజీఐటీలో రక్తదాన శిబిరం




గండిపేటలోని ఎంజీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీవనజ్యోతి బ్లడ్ బ్యాంక్‌కు 110 యూనిట్ల రక్తాన్ని దానం చేసినట్లు నిర్వాహకులు రవిచందర్ తెలిపారు.

- మణికొండ, నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ హైదరాబాద్
Thu, 07 November 2019
https://epaper.ntnews.com/c/45458904

# ‘ఎంజీఐటీ’లో రక్తదాన శిబిరం

**మణికొండ:** గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ)లో బుధవారం జాతీయ సేవా సంస్థ(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జయశంకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం ఉండాలన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనటంతో పాటు సమాజంపై అవగాహన కల్పించుకోవాలన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను విరివిగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు 110యూనిట్ల రక్తదానం చేశారు. జీవనజ్యోతి బ్లడ్‌బ్యాంక్, లయన్స్ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుల వారు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.



**రక్తదానం చేస్తున్న విద్యార్థులు**

సాక్షి రంగారెడ్డి
Thu, 07 November 2019
https://epaper.sakshi.com/c/45456580

# ‘ఎంజీఐటీ’లో రక్తదాన శిబిరం



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

**నార్సింగ్, నవంబర్ 6 (ఆంధ్రజ్యోతి):** గండిపేటలోని ఎంజీఐటీ ఇంజనీరింగ్ కళాశాల్లో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం వారు బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ జీవనజ్యోతి బ్లడ్‌బ్యాంకు వారు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 110 మంది విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ సేవా విభాగం తరపున రక్తాన్ని దానం చేశారు.

ఆంధ్రజ్యోతి ABN Thu, 07 November 2019 https://epaper.andhrajyothy.com/

# రక్తదానం అన్ని దానాలకన్నా గొప్పది

**నార్సింగి, న్యూస్‌టుడే:** అన్నిదానాల కన్నా రక్తదానం గొప్పదని, ప్రతి విద్యార్థీ రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని గండిపేట ఎంజీఐటీ ప్రిన్సిపల్ ప్రొ. జయశంకర్ అన్నారు. బుధవారం కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం విద్యార్థులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రిన్సిపల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయడమంటే ప్రాణదానం చేయడంతో సమానమన్నారు. మూడు మాసాలకోమారు రక్తదానం చేయవచ్చని, రక్తదానం చేస్తే ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. జీవనజ్యోతి బ్లడ్‌బ్యాంక్, లయన్స్‌క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌ల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 110 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.



రక్తదానం చేస్తున్న విద్యార్థులు